GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : srisamplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 10-1-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



## కొడుక్కి విషమిచ్చి తల్లి బలవన్మరణం

- కూతురు మరణం తట్టుకోలేక ఆమె తల్లి ఆత్మహత్యాయత్నం
- హస్తినాపురంలో హృదయ విదారక ఘటన
- తల్లీకుమారుడిది హత్యేనని బంధువుల ఆరోపణ

2లో



# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 9, జనవరి:** బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి, బాలల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, బాలల సంక్షమ కమిషన్ చైర్మన్ మహమ్మద్ వహీద్ లతో కలిసి సంక్షమ శాఖల అధికారులు, పోలీసు, కార్మిక, విద్య, వైద్య-ఆరోగ్య, పౌర సంబంధాల శాఖల అధికారులతో ఆపరేషన్ స్మైల్ అమలుపై సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బాలల హక్కులను కాపాడి వారికి మంచి భవిష్యత్తును అందించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని, బడి బయట పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలు, బాల కార్మికులను గుర్తించి పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. కార్మిక శాఖల అధికారులు బృంద సభ్యులతో కలిసి పరిశ్రమలు, దుకాణాలు, నిర్మాణ ప్రాంతాలు ఇతర ప్రదేశాలను సందర్శించి బాల కార్మికులను గుర్తించాలని తెలిపారు. 14 సంవత్సరాల లలోపు వయసు కలిగి బాల కార్మికులు పని చేస్తున్నట్లుగా గుర్తించినట్లయితే సంబంధిత సంస్థల యాజమాన్యంపై కేసులు నమోదు చేసి, బాధిత బాలలకు నష్టపరిహారం అందించాలన్నారు. బాల్యవివాహాలను నిర్మూలించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, బాల్య వివాహాల వలన కలిగే నష్టాలను ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లయితే తెలిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. గుర్తించబడిన బాల కార్మికులకు ఏదైనా ఆరోగ్య సమస్య ఉన్నట్లయితే వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ నెల 1 నుంచి 31 వరకు జిల్లాలో ఆపరేషన్ స్మైల్ నిర్వహించడం జరుగుతుందని, ఇటుక బట్టీలలో పనిచేసే వారి పిల్లలను పాఠశాలలో చేర్పించడం, అవసరమైన పుస్తకాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షమశాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి సిహెచ్. దుర్గాప్రసాద్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, జిల్లా మైనార్టీ సంక్షమ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా విద్యాధికారి శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సందర్భంగా చైనా మాంజా, లక్కీలాటరీలు లేకుండా పటిష్టమైన చర్యలు

- రోడ్డు భద్రత మహోత్సవ సందర్భంగా రానున్న రోజుల్లో ప్రత్యే క కార్యచరణ
- ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదా లను 20% తగ్గించడమే లక్ష్యం
- పోలీసు యూనిఫామ్ ప్రతిష్టకు భంగం వాటిల్లకుండా విదుల నిర్వఅబశ్రీశ్రీహణ చేపట్టాలి
- కోర్టు కేసులలో శిక్షల శాతం పెంచేలా దర్యాప్తు జరగాలి
- గ్రామాలలో సిసిటీవీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ప్రోత్సహిం చాలి
- మహిళలకు, విద్యార్థినులకు, రఅబశ్రీశ్రీక్షణగా పోలీసు అక్కద్వారా షీటీం ద్వారా పర్యవేక్షణ
- రికార్డులను ఎప్పటికప్పుడు న వీకరిస్తూ ఎలాంటి పెండె న్సీ లే కుండా చూడాలి
- జిల్లా పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావే శం
- ప్రతిభ కనబరిచిన 50 మంది సిబ్బందికి ప్రశంసా పత్రాలు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

2లో

# సంక్రాంతి సందర్భంగా చైనా మాంజా, లక్కీలాటరీలు లే కుండా పటిష్టమైన చర్యలు

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి:** రానున్న సంక్రాంతి సందర్భంగా చైనా మాంజా జిల్లా వ్యాప్తంగా లేకుండాసంక్రాంతి సందర్భంగా లక్కీ డ్రాలు, పేకాటలు, ఆసాం ఘిక కార్యకలాపాలు జరగకుం డా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరం లో జిల్లా పోలీసు అధికారులతో నెలవా రి నీరసమీక్ష సమావేశం నిర్వ హించిన జిల్లా ఎస్పీ ఈ సంద ర్భంగా పలు సూచనలు చేశా రు. సిబ్బందితో మాట్లాడుతూ రోడ్డు భద్రత మాసోత్సవ సంద ర్భంగా మైనర్ డ్రైవింగ్ జర గకుండా, లైసెన్స్ మేళా నిర్వ హిస్తూ, విద్యార్థులకు వ్యాసర చన పోటీలు, డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు, డ్రైవర్లకు అవ గాహన కార్యక్రమాలు, బైక్ ర్యా లీ, విద్యార్థులతో నడక ర్యాలీ లాంటివి నిర్వహించాలని సూ చించారు. ముఖ్యంగా నెలవారి నేరసమీక్ష సమావేశంలో రికా ర్డులను ఎప్పటికప్పుడు నవీక రిస్తూ నూతన సంవత్సరం నూ తన ఆలోచనలతో ప్రజలకు మరింత చేరువై పటిష్టమైన పో లీసు విధులను నిర్వర్తిస్తూ అ సాంఘిక కార్యకలాపాలు నిర్వ హించే వారిని ఉక్కు పాదంతో అణచివేయాలని సూచించా రు. ముఖ్యంగా గ్రామాలను సం దర్శిస్తూ ప్రజలకు చట్టాలపై, నేరాలపై, సైబర్ క్రైమ్ పై మ హిళల పట్ల జరుగు అఘాయి త్యాలపై, బాల్య వివాహాలు జ రగకుండా అవగాహన కల్పిం చాలన్నారు. ఎలాంటి సంద ర్భంలోనైనా డయల్ 100 కి స మాచారం అందించాలని తెలి పారు. రోడ్డు ప్రమాదాలపై రో డ్డు భద్రతా నియమాలు ట్రాఫిక్ నియమాలు పాటించేలా, గ్రా మ గ్రామాల సీసీటీవీ కెమెరా లు ఏర్పాటు చేసుకునే విధం గా నూతన సర్పంచులను ప్రో త్సహించాలన్నారు. పోలీసు యూనిఫామ్ ద్వారా పరువు, ప్రతిష్ట, కీర్తి లభిస్తాయని దాని ని సక్రమంగా ధరించాలని తెలి పారు. దాబా యజమానులచే సమావేశాలు ఏర్పాటు చేసి రో డ్డుపై పార్కింగ్ జరగకుండా దా బాలలో అసాంఘిక కార్యక లా పాలు జరగకుండా పర్యవేక్షం చాలన్నారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా గాం జాయి మాదకద్రవ్యాలు పై అ వగాహన కల్పించాలన్నారు. రాత్రి సమయాలలో ప్రత్యేకం గా బీట్ నిర్వహిస్తూ దొంగతనా లను నేరాలను అరి కట్టాల న్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వీడీసీలు చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడకుండా చూడాలన్నారు. లాడ్జిలలో హోటలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలని తెలిపా రు. గత నెల రోజులలో జిల్లా లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 50 మంది పోలీస్ అధికారు ల కు సిబ్బందికి ప్రత్యేకంగా ప్రశం సా పత్రాలను అందజేసి ప్రోత్స హించారు. దర్యాప్తులో నాణ్య త ప్రమాణాలను పాటించాల ని నేరస్తులకు శిక్షలు పడే విధం గా పరిశోధన కొనసాగించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల రి కార్డులను పరిశీలించి కేసుల వారిగా పూర్తి సమాచారాన్ని అ డిగి తెలుసుకున్నారు. ఈ కా ర్యక్రమంలో అదనపు ఎస్పీలు కాజల్ సింగ్ ఐపీఎస్, బి సు రేందర్ రావు, ఏఎస్పీ అడ్మిన్ పి మౌనిక ఐపీఎస్, శిక్షణ ఐపి ఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీ లు పోతారం శ్రీనివాస్, ఎల్ జీ వన్ రెడ్డి, సీఐలు, ఆర్ ఐ లు, ఎస్ ఐలు, డిసిఆర్బి, ఎన్ఐబి, సైబర్ క్రైమ్, ఐటి కోర్, ఫింగర్ ప్రింట్ రిజర్వేషన్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

# ఉచిత టైలరింగ్ శిక్షణతో మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్) జనవరి 9 :** శ్రీ మాతృ మహిళా మండలి, మాతృశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని 46, 47, 48 డివిజన్లకు చెందిన సుమారు 60 మంది మహిళలకు రెండు నెలలపాటు టిఆర్ఆర్ కాంప్లెక్స్‌లో విజయవంతంగా ఉచిత టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలు ఆర్థికంగా ఎదగాలని బిఆర్ఎస్ నాయకులు తోట రామారావు అన్నారు. ఈ శిక్షణ ముగింపు సందర్భంగా శుక్రవారం సారథి నగర్ లోని టిఆర్ఆర్ కాంప్లెక్స్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో మహిళలందరికీ ఉచిత భోజన సదుపాయంతో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమానికి 48వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ, తోట రామారావు లు ఉచితంగా కాంప్లెక్స్‌ను ఇవ్వడంతో పాటు మహిళలకు అవసరమైన అన్ని సౌకర్యాలు దగ్గరుండి ఏర్పాటు చేయడం హర్షణీయమని మాతృశ్రీ ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా తోట రామారావు, కార్పొరేటర్ తోట గోవిందమ్మ లు మాట్లాడుతూ... టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలు ఇంట్లోని కుటుంబ సభ్యుల దుస్తులు కుట్టుకోవడంతో పాటు మహిళలకు సంబంధించిన జాకెట్లు, లంగాలు కుట్టడం ద్వారా కుటుంబానికి తోడ్పడగలరన్నారు. అదేవిధంగా మరింత శిక్షణ పొంది నైపుణ్యం పెంచుకుంటే ఆర్థికంగా స్వతంత్రంగా ఎదగవచ్చని సూచించారు. ఒక మహిళ ఆర్థికంగా నిలబడితే కుటుంబం మొత్తం సంతోషంగా ఉంటుందని తెలిపారు. డివిజన్లోని మహిళలు కుల, మత, ప్రాంత, రాజకీయాలకు అతీతంగా ఒక కుటుంబం గా ఐక్యతతో శిక్షణ పొందినందుకు అభినందనలు తెలిపారు. శిక్షణ పొందిన మహిళలకు ప్రభుత్వం ఉచితంగా కుట్టు మిషన్లు అందజేయాలని, జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర జిల్లా అధికారులు స్పందించి వారికి సహకారం అందించాలని కోరారు. అదేవిధంగా తోట రామారావు మాట్లాడుతూ.. తమ కుమారుడు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంఎస్ ఆర్థోపెడిక్ డాక్టర్‌గా పనిచేస్తున్నారని, అవసరమైన వారికి టిఆర్ఆర్ ఆర్థోపెడిక్ హాస్పిటల్‌లో మాస్టర్ ఆఫ్ సర్జన్ డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్ ద్వారా ఉచిత వైద్య సదుపాయాలు అందిస్తామని, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శ్రీ మాతృ మహిళా మండలి, మాతృశ్రీ ఫౌండేషన్



ఉపాధ్యక్షురాలు ఎస్.కె. జాస్మిన్ మాట్లాడుతూ.. రెండు నెలల పాటు 60 మంది మహిళలు ఉచితంగా టైలరింగ్ నేర్చుకున్నారని, ఈ నైపుణ్యంతో వారి కుటుంబాలను ఆర్థికంగా బలపరుచుకోవాలని తెలిపారు. శిక్షణ పొందిన మహిళలు ఉద్యోగం కావాలనుకుంటే తమను సంప్రదిస్తే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. శిక్షణ పొందిన మహిళలు మాట్లాడుతూ.. ఎంతోకాలంగా ఉపాధికి తగిన శిక్షణ లేక ఇబ్బందులు పడుతున్న మాకు మాతృశ్రీ ఫౌండేషన్ ఇచ్చిన శిక్షణ ఎంతో ఉపయోగపడిందని, ఇంటి వద్దే ఉపాధి పొందే అవకాశం కలిగిందని తెలిపారు. ఇందుకు సహకరించిన బిఆర్ఎస్ నాయకులు తోట రామారావు, మాతృశ్రీ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. 46వ డివిజన్ నాయకులు కనకం భద్రయ్య, బొల్లెపల్లి విజయ్, ఆకుల సత్యం, జి. కృష్ణ నాయక్, తోట రమేష్ కుమార్, మాటేటి కిరణ్ లు మాట్లాడుతూ... తోట రామారావు కుటుంబం సర్వీస్ ఓరియెంటెడ్‌గా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని, వరదల సమయంలోనూ, వేసవి సమయాలలో, ఆపద సమయాలలో బాధిత కుటుంబాలకు భోజనం, వైద్యం, ఆర్థిక సహాయాలు అందించిన కుటుంబమని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ ఫౌండేషన్ సూపర్వైజర్ ఎండి. చాందిని, టైలరింగ్ టీచర్ ఎస్.కె. అరీషా ఈ కార్యక్రమంలో వంగాల వెంకట్ చేతి కృష్ణ, బాబా,టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కష్టజీవుల సంక్షమమే మోదీ సర్కార్ ధ్యేయం.

**గ్రామీణ ఉపాధికి మోదీ సరికొత్త భరోసా!**

**మోత్కూరు, జనవరి 09(క్రైమ్ మిర్రర్):** పేదల సంక్షమానికే వీబి–జి రామ్ జీ పథకం బీజేపీ మోత్కూరు మండలపార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో ఉండే పేదలకు ఉపాధి కల్పించటం, గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కొత్తగా జీ రామ్ జీ అనే కేంద్రప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన పథకానికి చట్టబద్ధత కల్పించిన నేపథ్యంలో ప్రతిపక్షలు అనవసరంగా దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ పథకం అమలైతే కాంగ్రెస్ పార్టీ పని అయిపోతుందని గ్రహించి తప్పుడు ప్రచారం మొదలు పెట్టారు. ఉపాధి హామీ పథకం పేరు మార్చలేదని, కొత్త పథకాన్ని తీసుకు వచ్చినట్లు స్పష్టం చేశారు. బీజేపీ ప్రభుత్వం గాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తోందన్నారు. ఈ పథకానికి 90 శాతం నిధులు కేంద్రమే ఇస్తోందని 10 శాతం మాత్రమే రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్నాయన్నారు. ఈ పథకంతో పేదలకు మరింత లాభం చేకూరే విధంగా ఉండాలనే మోదీ కొత్త పథకాన్ని తీసుకువచ్చారన్నారు. ప్రతిపక్షల తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దన్నారు.

# కొడుక్కి విషమిచ్చి తల్లి బలవన్మరణం

బడంగ్‌పేట్, జనవరి 9: ఎదుగుతున్న కుమారుడి ఉజ్వల భవిష్యత్తుకు బాటలేయాల్సిన తల్లి విషమిచ్చి కానరాని లోకాలకు పంపింది. నవమాసాలు మోసిన కన్న కొడుకుకు తానే స్వయంగా విషమిచ్చి కడతేర్చింది. కొడుకు మరణం తర్వాత తాను ఈ లోకంలో ఉండలేననుకున్న మాతృమూర్తి తానూ ఆత్మహత్య చేసుకుని తనువు చాలించింది. కన్న కూతురు అకాల మరణాన్ని చూసి తట్టుకోలేని ఆమె తల్లి ఆత్మహత్యాయత్నం చేసింది. ఈ హృదయ విదారక ఘటన మీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని హస్తినాపురంలో చోటుచేసుకుంది. మీర్‌పేట సీఐ శంకర్ నాయక్ కథనం ప్రకారం.. హస్తినాపురం డివిజన్ పరిధిలోని జయకృష్ణ ఇన్‌క్లేవ్ కాలనీలో యశ్వంత్ రెడ్డి, ఆయన భార్య సుస్మిత(27) కుమారుడు యశ్వంత్ నందరెడ్డి (11నెలలు) ఉంటున్నారు. గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో సుస్మిత తన కుమారుడికి విషమిచ్చి ఆ తర్వాత ఫ్యాన్‌కు ఉరేసుకున్నది. కూతురును విగతజీవిగా ఉండడాన్ని చూసిన తన తల్లి లలిత(50) గుర్తు తెలియని మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన బంధువులు ఆమెను ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. యశ్వంత్‌రెడ్డి వేధింపుల వల్లనే సుస్మిత, కుమారుడు మరణించారని బాధితురాలి బంధువులు ఫిర్యాదు చేశారని సీఐ తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు. కుమారుడికి విషమిచ్చి, భార్యను హత్య చేసి యశ్వంత్‌రెడ్డి ఆత్మహత్యగా చిత్రీకరించారని బాధితురాలి తరఫు బంధువులు ఆరోపిస్తున్నారు. సుస్మిత, ఆమె కుమారుడి అకాల మరణంపై పలు అనుమానులు ఉన్నట్లు బంధువులు చెప్తున్నారు.

# సకాలంలో బ్రెయిన్ అన్యూరిజం స్టెంటింగ్ చేసి రోగి ప్రాణాలను కాపాడిన మలక్పేట యశోదా హాస్పిటల్ వైద్యబృందం




**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్ మలకపేట యశోద హాస్పిటల్ కు చెందిన ఐతీ. సూరిశెట్టి భరత్ కుమార్ ( కన్సల్టెంట్ న్యూరో ఫిజిషియన్ ), ఐతీ. హరి కిషోర్ కామేపల్లి ( కన్సల్టెంట్ న్యూరో ఒ ఇంటర్వెంషనల్ రేడియోలోజిస్ట్ ) , వీతీ.శ్రీనివాస్ చీదురా ( అసోసియేటెడ్ వైస్ ప్రెసిడెంట్ ) పాల్గొని మాట్లాడారు . ఖమ్మం ప్రాంతానికి చెందిన 46 సంవత్సరాల మహిళ 07/11/2025న తీవ్రమైన తలనొప్పి , వాంతులు , రెండు కళ్లలో మసక చూపు వంటి సమస్యలతో మలకపేట యశోద హాస్పిటల్ కి వచ్చారు . వెంటనే యశోద హాస్పిటల్ బృందం స్పందించి ఆమెకు ఎం ఆర్ ఐ బ్రెయిన్ చేయగా ద్వైపాక్షక సబ్ ఆరాక్నాయిడ్ హేమరేజ్ ఉన్నట్లు తేలింది . అత్యంత ప్రమాదకరంగా ఉండటంతో వెంటనే యశోదా హాస్పిటల్కి రిఫర్ చేశారు . ఇక్కడ అత్యవసర పరీక్షలు నిర్వహించగా సిరిబ్రల్ ఆంజియోగ్రామ్లో ఎడమ ఏ సి ఏ ఏ 1 సిగ్మెంట్లో చిన్న పరిమాణం , విస్తృతమైన మెడ కలిగిన సాక్యులర్ అన్యూరిజం ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది . అన్యూరిజం డోమ్ ఇంఫరమెడియల్లీ మరియు ఆంటీరియర్లీ వైపు ఉండగా సంబంధిత సెగ్మెంట్లో ఎక్టసినా (డైస్ప్లాసిస్ సూచన) కనిపించింది . ఎడమ ఏ సి ఏ ఏ 1 మరియు ఏ 2 సెగ్మెంట్ లో మోడరేట్ వసూస్పాజం ఉన్నప్పటికీ డిస్టల్ పెర్ఫ్యూషన్ సక్రమంగా ఉంది . రోగికి టైపు ×× డైబెట్స్ మెల్లిటస్ , హైపరటెన్షన్ వంటి సహ వ్యాధులు ఉండటంతో కేసు అత్యంత క్లిష్టంగా పరిగణించబడింది . ఈ పరిస్థితి తక్షణ న్యూరో ఇంటర్వెన్షనల్ చికిత్స అవసరం . అందుబాటులో ఉన్న అత్యాధునిక న్యూరో సర్జరీ సదుపాయాలతో అనుభవజ్ఞులైన వైద్య బృందం మరియు తక్షణ అత్యవసర సేవలు అందించి రోగి ప్రాణాలను కాపడగలిగామని అన్నారు . ఇటువంటి అత్యంత క్లిష్టమైన బ్రెయిన్ అన్యూరిజం కేసులను కూడా విజయవంతంగా చికిత్స చేయగలుగుతున్నామని తెలిపారు . అత్యాధునిక అత్యవసర వైద్య సేవలు , ఐసీయూ , ఆధునిక న్యూరో ఇంటర్వెన్షనల్ మౌలిక సదుపాయాలు , న్యూరో ఇమేజింగ్ సాంకేతికత , అనుభవజ్ఞులైన అత్యవసర శస్త్రచికిత్స వైద్య బృందాలు మరియు 24/7 న్యూరో క్రిటికల్ కేర్ సేవలు యశోదా ఆసుపత్తుల అన్ని శాఖల్లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు . అకస్మాత్తుగా వచ్చే తీవ్రమైన తలనొప్పిని చాలాసార్లు సాధారణ సమస్యగా భావిస్తాం . కానీ కొన్ని సందర్భాల్లో అది తలనొప్పి, మెదడులో దాగి ఉన్న ప్రాణాపాయకరమైన సమస్యకు సంకేతంగా ఉంటుంది . అటువంటి అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఒకటి బ్రెయిన్ అన్యూరిజం మెదడులోని రక్తనాళం బలహీనమై టెలూన్లా ఉబ్బి , ఎప్పుడైనా పగిలే ప్రమాదం ఉన్న స్థితి . బ్రెయిన్ అన్యూరిజం పగిలినప్పుడు మెదడులో అకస్మాత్తుగా రక్తస్రావం జరుగుతుంది . ఇది క్షణాల్లోనే స్ట్రోక్, శాశ్వత నర సంబంధిత లోపాలు, కోమా లేదా మరణానికి దారితీయవచ్చు . అలాంటి పరిస్థితుల్లో ఆలస్యం లేకుండా మెదడు స్కాన్లు చేయడం, ఖచ్చితమైన నిర్ధారణకు రావడం, వెంటనే సరైన శస్త్రచికిత్స చేయడం అత్యంత కీలకం . ఆమె కేసు పగిలిన భారీ బ్రెయిన్ అన్యూరిజం , మెదడులో అక్యూట్ రక్తస్రావం , అత్యవసర న్యూరో వాస్క్యులర్ పరిస్థితి . క్లిష్టతను దృష్టిలో ఉంచుకుని న్యూరో ఇంటర్వెన్షన్ బృందం అత్యవసర స్టెంటింగ్ చేయాలని నిర్ణయించింది . 09/11/2025న జనరల్ అనస్థీషియా ఇచ్చి పూర్తి జాగ్రత్తలతో లియో టీబీ బ్రేడెడ్ స్టెంట్ (3ఇ25 మి.మీ) ను ప్రాక్సిమల్ ఏ 2 నుండి ఏ 1 సిగ్మెంట్ వరకు అమర్చారు . స్టెంట్ అమర్చిన వెంటనే థ్రోంబోసిస్ కనిపించడంతో ఇంట్రా – ఆర్టీరియల్ టిలోఫిటోన్ ఇచ్చి నియంత్రించారు . తరువాతి ఆంజియోగ్రామ్లలో రక్తప్రవాహం సక్రమంగా పునరుద్ధరించబడి అన్యూరిజం స్థాయి తగ్గింది . అత్యవసర సిరిబ్రల్ ఆంజియోగ్రామ్ ట్రైడెడ్ స్టెంట్ (లియో బేబీ 3ఇ25 మీ.మీ) అమరిక , ఇంట్రా ఆర్టీరియెల్ టైరోఫిటన్ ద్వారా థ్రోంబోసిస్ నియంత్రణ , డ్యూయెల్ యాంటి ప్లేట్ లెట్ థెరపీ (యాస్పిరిన్ ం టెకాగ్రిలోర్) , ఐ.సి.యు సబ్జెక్టివ్ కేర్, వెంటిలేటర్ సపోర్ట్ పి.ఆర్.బి.సి ట్రాన్స్ ఫ్యూజన్, యాంటీ పైలెప్టిక్స్ స్టాటిన్స్ డయాటెటిక్ వంటివి చికిత్సలో ప్రధానమైన అంశాలు అన్ని అన్నారు . ఇవి అత్యంత క్లిష్టమైన మరియు ప్రాణాపాయకరమైన బ్రెయిన్ అన్యూరిజం వంటి న్యూరో వాస్క్యులర్ అత్యవసర పరిస్థితులను కూడా సమర్థవంతంగా నిర్వహించేందుకు సహాయపడుతున్నాయని నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు వ్యాధులకు కూడా చికిత్స అందుబాటులో ఉంటుందన్నారు .



# కొత్తపేటలో లియోర కేఫ్ ప్రారంభోత్సవం

- ముఖ్య అతిథులుగా దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, నాయకోటి పవన్ కుమార్

**ఎల్బీనగర్ జనవరి 9,( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** కొత్తపేట పరిధిలో నూతనంగా ప్రారంభించిన లియోర కేఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి కొత్తపేట్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ లు హాజరై నూతన కేఫ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ మాట్లాడుతూ కేఫ్ నిర్వహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు కొత్త వ్యాపారాలు ప్రారంభించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మరియు ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడతాయని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కార్పొరేటర్ పవన్ కుమార్ లు ఐ న్యూస్ ఛానల్ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

# పర్వేద ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శుక్రవారం పర్వేద గ్రామపంచాయతీ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సంబరాలు జరిపారు. గాలిపటాల ఎగరవేస్తూ రంగురంగుల గాలిపటాలతో విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. సంప్రదాయ ముత్యాలు పాటలు భోగి సంక్రాంతి కనుమ మకర సంక్రాంతి ప్రాముఖ్యతను వివరిస్తూ రంగుల ముగ్గులతో పాఠశాలను అలంకరించారు. కాగితపు గాలిపటాలు తయారుచేసి ఎగురవేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కటికే సతీష్ కుమార్ మాట్లాడుతూ మాతృదేవోభవ పితృదేవోభవ ఆచార్యదేవోభవ,అనీ పెద్దలను గౌరవిస్తూ మాట్లాడుతూ , గ్రామంలో ఉన్న రైతులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ నా ముగ్గురి కూతుర్లను కూడా గవర్నమెంట్ స్కూల్లో చదివిస్తున్నాను టీచర్స్ ఉన్న అనుభవం చాలా పెద్దది నా కూతుర్లు కూడా చదువుకొని వాళ్ల స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాను మా ఊల్లో గవర్నమెంట్ స్కూల్లో టీచర్స్ కి చాలా ఓపిక ఎక్కువ చదువు కూడా బాగానే చెప్తున్నారు. ఇలాంటి సంబరాలు చేయడం ఎంతో సంతోషకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వేద ప్రాథమిక పాఠశాల ప్రిన్సిపల్ యాదయ్య, ఉపాధ్యాయులు మంజుల,శ్వేత విద్యార్థుల తల్లిదండ్రులు , కటికే సతీష్ కుమార్, పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూములను అమ్మి పాలన కొనసాగిస్తున్న చేతగాని ప్రభుత్వం

- వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
- బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బోళ్లసుదర్శన్ డిమాండ్

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి ఆరు గారంటీలను నామమాత్రంగా ప్రకటించి,వాటిని నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైంది.కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బియ్యం తీసుకువెళ్లి సంచుల పైన ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడో ప్రధానమంత్రిగా ఉన్న ఇందిరాగాంధీ ఫోటో ముద్రించిపంచుతుంది.అదే మన తెలంగాణ రాష్ట్రానికి చెందినా వ్యక్తి ప్రధానమంత్రిగా చేసిన పీవీ నరసింహారావు ఫోటో ముద్రించడానికి మాత్రం కాంగ్రెస్ పార్టీకి మనసొప్పలేదు.కానీ గాంధీ వారసులమని నకిలీ గాంధీలుగా చలామణి అవుతున్న కుటుంబానికి వత్తాసు పలుకుతున్న కాంగ్రెస్ పార్టీ.కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని మరింత ప్రతిష్టంగా బాధ్యతాయుతంగా నిర్వహించడం కోసం. వ్యక్తుల పేర్లు కాకుండా వికసిత్ భారత్ లక్ష్యంగా జీ రాం జీ అని పేరు మార్చడం జరిగింది.దీనిపైన కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ నిరసనతెలియజేయడం భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది.జి రామ్ జి పథకం



ద్వారా ప్రజలకు 125 రోజులు పని దినాలు పెంచుతూ,నాణ్యమైన పనిని కల్పిస్తూ, పనిరోజులు లేని యెడల వారికి ఉపాధి భృతినీ,కల్పించడం, రైతులకు వ్యవసాయ పనుల సమయంలో పనులు నిలిపివేయడం,భవన నిర్మాణ పనులలో ఉపాధి కార్మికులను ఉపయోగించుకోవడం ఈ రకంగా అనేక రకాలుగా ప్రజలకు మేలు చేయడం కోసం ఈ పథకాన్ని రూపకల్పన చేయడం జరిగింది.కానీ ఈ కాంగ్రెస్ పార్టీ ప్రజల పైన కపట ప్రేమ ప్రదర్శిస్తూ,ఇచ్చిన హామీలను నెరవేర్చక, ప్రజలను దారి మళ్లించడం కోసం ఇలాంటి నిరసన కార్యక్రమాలు చేపడుతుందని వారు ఎద్దేవా చేశారు.



# లిటిల్ ఫ్లవర్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**త్రిపురారం : జనవరి 09 : క్రైమ్ మిర్రర్:** నల్లగొండ జిల్లా త్రిపురారం మండల మరియు గ్రామ పరిధిలో ఉన్న లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సందర్భంగా రంగవల్లుల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా త్రిపురారం గ్రామ సర్పంచ్ శ్రీమతి బైరం లక్ష్మ కృష్ణ హాజరై, ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీమతి బైరం లక్ష్మ కృష్ణ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనగా సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించే పవిత్రమైన సమయం, అందులోనూ పంటలు చేతికొచ్చిన ఆనందంతో రైతులు జరుపుకునే పండుగ ఇది అన్నారు. భోగి మంటలతో చలిని తరిమేసి, ఇంటి ముందు ముగ్గులు వేసి, బసవన్నను ఆహ్వానించే గంగిరెద్దులతో తమ సంప్రదాయాలు చాటుకుంటారు. ఇది ప్రకృతికి, సంపదకు కృతజ్ఞతలు చెప్పే సకుటుంబ పండుగ అని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. ప్రధానాచార్యులు కందిమల్ల దామోదర్ మాట్లాడుతూ సంక్రాతి పండుగ అనేది కొత్త ఆరంభాలకు సూచిక అని, ధనుర్మాసం ముగింపుకు మరియు పుణ్యకాలానికి ప్రతీక అని సంక్రాంతి గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సమన్వయకర్త వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు మహేష్, వెంకట్, సైదులు, మొయినుద్దీన్, నాగరాజు, అనిల్, ఇంద్రారెడ్డి, మహిళా ఉపాధ్యాయులు కవిత, సరిత, క్రాంతి, మాధవి, జ్యోతి, అనంతలక్ష్మ, మానస, శివకుమారి, శ్రీలక్ష్మ, అనురాధలు పాల్గొన్నారు.

# అవగాహన సదస్సు వేదికగా మానవత్వం

**బాధిత కుటుంబానికి హెల్పింగ్ హాండ్స్ చేయూత**

**పెద్దపెల్లి జిల్లాకమాన్‌పూర్, క్రైమ్ మిర్రర్.జనవరి 9: న్యూస్:** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గంజాయి,మత్తు పదార్థాల ట్రాఫికింగ్,షీ టీమ్స్,సైబర్ నేరాల నియంత్రణపై నిర్వహించిన అవగాహన సదస్సు మానవత్వానికి వేదికగా మారింది.కమాన్‌పూర్‌కు చెందిన కొంతం చందు (రామ్మూర్తి కుమారుడు) ఇటీవల జరిగిన కారు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలై,హైదరాబాద్‌లోని సిటీ న్యూరో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు.వైద్య ఖర్చులు సుమారు రూ.10 లక్షల వరకు అవసరమని వైద్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో కమాన్‌పూర్ హెల్పింగ్ హాండ్స్ ముందుకొచ్చి బాధిత కుటుంబానికి రూ.1,20,200 ఆర్థిక సహాయాన్ని అందించింది.ఈ మొత్తాన్ని పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి చేతుల మీదుగా కొంతం అనితకు అందజేశారు.కష్ట సమయంలో అందిన ఈ సహాయం ప్రజల్లో హృదయాన్ని తాకుతూ,సామాజిక బాధ్యతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది.



# రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో చైనా మంజా అమ్మకాలపై విస్తృత తనిఖీలు

**పెద్దపల్లి జిల్లా రామగుండం కమిషనరేట్ క్రైమ్ మిర్రర్ జనవరి 9 న్యూస్ :**చైనా మంజా విక్రయించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి మరియు మంచిర్యాల జోన్లలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని చైనా మంజా అమ్మకాలపై విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగింది. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజల ప్రాణభద్రతను కాపాడే లక్ష్యంతో చైనా మంజా అమ్మకాలు,నిల్వలు మరియు రవాణాపై పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. చైనా మంజా వల్ల ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, చిన్నారులు మరియు పక్షులు తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారని, గతంలో పలువురు గాయపడిన ఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో, ముందస్తు చర్యలలో భాగంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక బృందాలతో మార్కెట్లు, దుకాణాలు, గోదాములు మరియు రోడ్లపై విస్తృత తనిఖీలు చేపట్టారు. చైనా మంజా తయారీ,అమ్మకం, నిల్వ మరియు వినియోగం పూర్తిగా నిషేధించబడినవని పోలీసులు స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా చైనా మంజాను విక్రయించినా లేదా వినియోగించినా



సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి చైనా మంజాను వినియోగించకుండా ఉండాలని,తమ పిల్లలను కూడా దాని నుంచి దూరంగా ఉంచాలని సూచించారు. ఎక్కడైనా చైనా మంజా అమ్మకాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ప్రజల సహకారంతోనే ప్రమాదాలను పూర్తిగా నివారించగలమని పోలీసులు తెలిపారు.

# గ్రామ పంచాయతీ అంగన్ వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో జలంధర్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ఎంపీడీవో జలంధర్ రెడ్డి అరూర్ గ్రామ పంచాయతీ అంగన్‌వాడీ కేంద్రాన్ని మరియు గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించబడుతున్న రిజిస్టర్లను పరిశీలించి, నమోదు చేసిన వివరాలపై విచారణ చేపట్టారు.సిబ్బంది సమయపాలన పాటించాలని,ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు లేదా అభ్యర్థనలకు ఎటువంటి ఆలస్యం లేకుండా స్పందించాలని ఆదేశించారు.అంగన్‌వాడీ కేంద్రంలో అందిస్తున్న ఆహారం నాణ్యతను,గుడ్ల సరఫరాను పరిశీలించారు.హాజరు రిజిస్టర్లు,మరుగుదొడ్ల పరిస్థితి,కేంద్ర ప్రాంగణాన్ని తనిఖీ చేశారు.గర్భిణీ మరియు పాలిచ్చే మహిళలతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.చిన్న చిన్న లక్షణాలను కూడా నిర్లక్ష్యం చేయకుండా తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వారికి సూచించారు.ఆరోగ్య సమస్యలు తలెత్తినట్లయితే తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే కేంద్ర ప్రాంగణంలో పరిశుభ్రతను కట్టుదిట్టంగా పాటించాలని సిబ్బందికి ఆదేశించారు.ఈ పరిశీలనలో మాజీ జెడ్పీటీసీ వాకింటి అనంత రెడ్డి కూడాపాల్గొన్నారు.తదుపరి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, సంబంధిత అధికారులు పనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించి,నిర్మాణాలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.లబ్ధిదారులను ఇసుక సరఫరా ఖర్చులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు, ఇసుక ధర విషయంలో ఎవరైనా విక్రేతలు అధిక ధరలు వసూలు చేసినట్లయితే,వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా సంబంధిత అధికారులు వెంటనే అందుబాటులో ఉండి



పరిష్కరించాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రతి వారం నివేదికను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ఆల్ ఇండియా బార్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన కత్రోజు స్రవంతి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గొల్లె పల్లి గ్రామానికి చెందిన కత్రోజు స్రవంతి ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్ లో ఉత్తీర్ణత సాధించిన సాధించింది కత్రోజు నరసింహ చారి మధవి ల కూతురు స్రవంతి జనవరి 7వ తేదీన బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బీసీఐ అధికారికంగా ప్రకటించిన ఫలితాలలో దేశవ్యాప్తంగా ఉత్తీర్ణత నమోదు కాగా గ్రామీణ ప్రాంతం నుండి కత్రోజు స్రవంతి విజయం సాధించింది భారతదేశంలోని సర్టిఫైడ్ లీగల్ ప్రాక్టీషనర్ గా అర్హత



సాధించే ప్రయాణం ఎంతో కష్టమైందని రాజ్యాంగ చట్టం క్రిమినల్ ప్రొసీజర్ సివిల్ ఎతిక్ కిలో అవగాహన ఎంతో అవసరం,గొల్లేపల్లి గ్రామానికి చెందిన కత్రోజు స్రవంతి విజయం పట్టుదల లక్ష్యం పట్ల స్పష్టత ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చునని స్రవంతి నిరూపించిందని పలువురు పేర్కొన్నారు.అలాగే గ్రామవాసులు, మండలంలోని పలువురు స్రవంతిని అభినందించారు.






## ఈనెల 10 నుంచి 16 వరకు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు

జిల్లా విద్యా అధికారి జి.శారద

పెద్దపల్లి, జిల్లా క్రైమ్ మిర్రర్.జనవరి 09: న్యూస్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈ నెల 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు అన్ని పాఠశాలలకు సెలవులు ప్రకటించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద తెలిపారు. ఈ మేరకు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పెద్దపల్లి జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలన్నీ ప్రభుత్వ ఉత్తర్వులను విధిగా అమలు చేయాలని సూచించారు. సెలవుల సమయంలో పాఠశాలలు నడిపినా, ఉపాధ్యాయులను పాఠశాలలకు రావాలని ఒత్తిడి చేసినా సంబంధిత యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే అటువంటి పాఠశాలల వివరాలను ఉన్నతాధికారులకు సిఫారసు చేయాల్సి వస్తుందని జిల్లా విద్యా అధికారి స్పష్టం చేశారు. పండుగ వేళ విద్యార్థులు, ఉపాధ్యాయులు కుటుంబాలతో కలిసి ఆనందంగా సంక్రాంతిని జరుపుకోవాలన్న ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాలను గౌరవించి, సెలవులను సమగ్రంగా అమలు చేయాలని విద్యాశాఖ మరోసారి గుర్తు చేసింది.

## గాయత్రీ స్కూల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



క్రైమ్ మిర్రర్ వలిగొండ: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణములోని గాయత్రి స్కూల్ లో సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. హ్యాపీ సంక్రాంతి వరుస క్రమములో కూర్చున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనురాధ మాట్లాడుతూ సంక్రాంతి అంటే సూర్యుడు ఒక రాశి నుంచి మరో రాశిలోకి మారడంలో (సంక్రమణం), ముఖ్యంగా ధనురాశి నుండి మకర రాశిలోకి ప్రవేశించే పవిత్ర సమయం,దీనితో ఉత్తరాయణం మొదలవుతుంది, పండించిన ధాన్యం ఇంటికి వచ్చేది కాబట్టిరైతుల ఆనందాన్ని,కుటుంబ సభ్యుల సంతోషాన్ని, సంప్రదాయాలను తెలిపే ముఖ్యమైన తెలుగు పండుగ. దీనిని భోగి,సంక్రాంతి, కనుమ,అని మూడు రోజులు వైభవంగా జరుపుకుంటారు.పిల్లలకు,తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో చైర్మెన్ టావుతాం నరహరి,పడమటి మురళీధర్ రెడ్డి, కొంతం బిక్షపతి, పాలకూర్ల వెంకటేశం, బిమిడి కవిత,నవీన్ రెడ్డి,సుదీర్,రమేష్ స్వామి,సాయి ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు షీ టీమ్, మహిళా చట్టాలపై అవగాహన



పెద్దపల్లి జిల్లా రామగుండం కమిషనరేట్ జనవరి 9 న్యూస్: మహిళలు, విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో నస్పూర్‌లోని మార్టిన్ గ్రామర్ హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పోక్సో చట్టం,ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా,గుడ్ టచ్--బ్యాడ్ టచ్, ట్రాఫిక్ నియమాలు, టీ-సేఫ్ యాప్ మరియు షీ టీమ్ సేవల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ, పోక్సో చట్టం ద్వారా 18 సంవత్సరాల లోపు పిల్లలకు లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించబడుతుందని,పిల్లలపై నేరాలకు పాల్పడిన వారికి కఠినమైన శిక్షలు విధించబడతాయని తెలిపారు.ఈవ్ టీజింగ్‌కు గురైనప్పుడు భయపడకుండా వెంటనే డయల్ 100 లేదా షీ టీమ్‌ను సంప్రదించాలని సూచించారు.అలాగే సామాజిక మాధ్యమాల్లో అప్రమత్తంగా ఉండాలని,సైబర్ నేరాలకు సంబంధించి హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని కూడా పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఇన్‌చార్జి ఎస్.ఐ.ఉషారాణి గుడ్ టచ్--బ్యాడ్ టచ్ అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, అపరిచితుల అనుచిత ప్రవర్తనను వెంటనే తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. మహిళల భద్రత కోసం టీ-సేఫ్.యాప్ వినియోగంపై వివరించారు. షీ టీమ్ సేవల కోసం డయల్ 100తో పాటు రామగుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700, మంచిర్యాల షీ టీమ్ నంబర్ 8712659385లను గుర్తుంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నరేష్ కుమార్,జిల్లా షీ టీమ్ ఇన్‌చార్జి ఎస్.ఐ.ఉషారాణి, పాఠశాల ప్రిన్సిపాల్ సభిహా సుల్తానా,షీ టీమ్ సిబ్బంది మహిళా కానిస్టేబుల్ శ్రీలత,కానిస్టేబుల్ సతీష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సెలవుల నేపథ్యంలో భీమారం కేజీబీవీ పాఠశాలలో అవగాహన కార్యక్రమం ఎస్ఐ శ్వేత



పెద్దపెల్లి జిల్లా రామగుండం కమిషనరేట్ జనవరి 9 న్యూస్: సంక్రాంతి సెలవుల సందర్భంగా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలనే ఉద్దేశంతో భీమారం కేజీబీవీ (కె జి బి వి) పాఠశాలలో విద్యార్థినులతో భీమారం ఎస్.ఐ. శ్వేత ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినులకు సైబర్ మోసాలు, ఓటీపీ మోసాలు, ఏపీకే (ఏపికె) ఫైళ్ల వల్ల కలిగే ప్రమాదాలు, సామాజిక మాధ్యమాల ప్రభావం,పిల్లలపై వేధింపులు, ఆత్మహత్య ఆలోచనలు,అలాగే విద్య ప్రాధాన్యత వంటి తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ.శ్వేత మాట్లాడుతూ, సోషల్ మీడియాలో వచ్చే తెలియని లింకులు లేదా ఏపీకే ఫైళ్లను డౌన్‌లోడ్ చేయవద్దని,ఎవరికీ ఓటీపీ వివరాలు ఇవ్వకూడదని సూచించారు.సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. సోషల్ మీడియాను బాధ్యతతో వినియోగించాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు వెంటనే తెలియజేయాలని సూచించారు.అలాగే విద్యార్థులు జీవితంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఆత్మహత్య వంటి ఆలోచనలు చేయకుండా ధైర్యంగా ముందుకు సాగాలని,విద్యే భవిష్యత్తుకు పునాది అని వివరించారు.

# క్రీడలతో మానసిక ఆరోగ్యం



క్రైమ్ మిర్రర్,మంగపేట: క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుందని రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్య రామ్ అన్నారు.శుక్రవారం మండలంలోని రాజుపేట గ్రామంలో పాత సినిమా హాల్ నందు కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు ఆధ్వర్యంలో అంబెడ్కర్ యూత్ వారిచే ములుగు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి మెగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించగా ముఖ్య అతిధిగా కుంజా సూర్య రామ్ విచ్చేసి రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా సూర్య మాట్లాడుతూ..ఈ రోజుల్లో యువత మత్తు,వ్యాసనాలకు అలవాటు కాకుండా ఏదైనా ఒక క్రీడను ఎంచుకొని క్రీడల్లో రాణించి తల్లితండ్రులకు,వారి జిల్లాకు మంచి పేరు తెచ్చుకొనే విధంగా ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైల జయరామ్ రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఇస్సార్ ఖాన్, నియోజకవర్గ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి,మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు,కొంకతి సాంబశివరావు,జిల్లా, నియోజకవర్గం, బ్లాక్ కాంగ్రెస్,మండల సీనియర్ నాయకులు, అంబెడ్కర్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## లింగోజిగూడెం జడ్పీహెచ్ఎస్ లో సంక్రాంతి సంబరాలు



**చౌటుప్పల్.జనవరి 09. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండలం, లింగోజీగూడెం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొని పండుగకు మరింత శోభను చేకూర్చారు. విద్యార్థులకు రంగురంగుల ముగ్గుల పోటీలు, పతంగుల పోటీలు నిర్వహించారు. భోగి మంటలు, హరిదాసు పాటలు, గంగిరెద్దు నృత్యాలు అలరించాయి. విద్యార్థులు సంప్రదాయ వేషధారణలతో ఆకట్టుకున్నారు. సంక్రాంతి ప్రాముఖ్యత, భారతీయ సంస్కృతి విలువల ప్రశస్తిని ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ.. సంక్రాంతి వంటి పండుగలు విద్యార్థుల్లో సంస్కృతి, ఐక్యత, సంప్రదాయాలపై గౌరవాన్ని పెంపొందిస్తాయన్నారు. రంగవల్లుల పోటీలు విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీయడంలో ఉపయోగపడతాయన్నా రు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు, గ్రామ పెద్దలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్, కేఆర్. మాదవ రెడ్డి, వి అరుణ, సిహెచ్. పురుషోత్తమ చారి, వి. విజయలక్ష్మి, పి. రమేశ్ రెడ్డి, బి. అనిల్ కుమార్ రెడ్డి, పి. దేవేందర్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆనంద్ బాగ్ లో ఘనంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు

- 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ నాయకుడు జెన్ని సతీష్



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకల సందర్భంగా శుక్రవారం మల్కాజ్గిరి డివిజన్ పరిధిలోని ఆనంద్ బాగ్ రామచంద్ర సి సి పివిల్ దగ్గర మల్కాజ్గిరి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జి ఎన్ వి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మైనంపల్లి హనుమంతరావు సతీమణి మైనంపల్లి వాణి ముఖ్యఅతిథిగా పాల్గొని భారీ కేకును కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జి ఎన్ వి సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో సుమారుగా 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పేదల పెన్నిధి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నిండు నూరేళ్ల ప్రజా జీవితంలో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ గ్రోవ్ లో సంక్రాంతి సందడి



**చౌటుప్పల్.జనవరి 09. క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి పండుగకు ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలకు శనివారం నుండి సెలవులు ప్రకటించడంతో పలు పాఠశాలల్లో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చౌటుప్పల్ పట్టణ పరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల ఆవరణమంతా చక్కటి రంగవల్లులతో విద్యార్థులు తీర్చిదిద్దారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా విద్యార్థులకు ముగ్గుల పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో భాగంగా బొమ్మల కొలువు, రకరకాల పిండి వంటల ప్రదర్శన, చిన్నారులకు భోగి పళ్ళు పోశారు. హరిదాసులు, గంగిరెద్దుల వారి వేషధారణలో విచ్చేసిన విద్యార్థులు అందరినీ ఆకట్టుకున్నారు. ఎరుకల సాని వేషధారణలో విచ్చేసిన విద్యార్థిని అందరికీ ఎరుక చెబుతానని హడావిడి చేసింది. పాఠశాల ముందు మైదానంలో పాఠశాల చైర్పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి భోగి మంటలు వెలిగించారు. పాలకడవల్లో పాలను పొంగించారు. విద్యార్థులంతా భోగిమంటల చుట్టూ కోలాటాలాడుతూ ఆనందపరిచారు. రంగురంగుల గాలిపటాలతో అంబరమంతా నింపివేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతి కార్యక్రమాలలో విద్యార్థిని విద్యార్థులు చక్కని నృత్యాలతో అందరిని అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి విద్యార్థులకు, తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాలల డైరెక్టర్ ఎస్ లక్ష్మ పూజా కార్యక్రమాలు నిర్వహించి సంక్రాంతి పండుగ ప్రశస్తిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బచ్పన్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



**చౌటుప్పల్.జనవరి 09. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బచ్పన్ ప్రైమరీ పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలను పాఠశాల కరస్పాండెంట్ సామ యాదిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు ఎడ్ల హిమబిందు రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని పండుగకు మరింత శోభను చేకూర్చారు. విద్యార్థులకు రంగురంగుల ముగ్గుల పోటీలు, పతంగుల పోటీలను ఉపాధ్యాయులు నిర్వహించారు. భోగి మంటలు, హరిదాసు పాటలు, గంగిరెద్దు నృత్యాలు అలరించాయి. విద్యార్థులు సంప్రదాయ వేషధారణలతో ఆకట్టుకున్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో పిండివంటలను చేశారు. విద్యార్థులకు భోగి పండ్లు పోశారు. సంక్రాంతి ప్రాముఖ్యత, భారతీయ సంస్కృతి విలువల ప్రశస్తిని ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎడ్ల హిమబిందు రెడ్డి మాట్లాడుతూ.. సంక్రాంతి వంటి పండుగలు విద్యార్థుల్లో సంస్కృతి, ఐక్యత, సంప్రదాయాలపై గౌరవాన్ని పెంపొందిస్తాయన్నారు. రంగవల్లుల వంటి పోటీలు విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీయడంలో ఉపయోగపడతాయన్నారు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు, గ్రామ పెద్దలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి పాఠశాల కరస్పాండెంట్ సామాయాదిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు హిమబిందు రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా : సర్పంచ్ పాలకూరి రమాదేవి

- బహుమతులు అందజేసిన సర్పంచ్



**మునుగోడు క్రైమ్ మిర్రర్( 09 జనవరి):** మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీదేవిగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని పాఠశాలలో చిన్నారులకు ముగ్గుల పోటీలు, పతంగి పోటీలు నిర్వహించారు.. ముఖ్య అతిథిగా గ్రామ పంచాయతీ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ లు పాల్గొని ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు, వార్డు సభ్యులతో కలిసి బహుమతులు అందజేశారు.. సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించడం ద్వారా విద్యార్థిలోని నైపుణ్యాలు వెలికితీయవచ్చు అని అన్నారు.. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.. పాఠశాలకు మొట్టమొదటిసారిగా వచ్చినటువంటి సర్పంచ్ పాలకూరి రమాదేవి, ఉప సర్పంచ్ ఉప్పునూతల సుగుణమ్మ, లను వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు... ప్రధానోపాధ్యాయులు ధన భార్గవి, ,10 వ వార్డు సభ్యులు నారగొని అనూష జగన్,,11 వ వార్డు సభ్యులు సద్దల కళ్యాణి శ్రీశైలం ఉపాధ్యాయులు... నరసింహ, మురళీ ,వెంకన్న, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి రాజగోపాల్ ను కలసిన, టిడబ్ల్యూజేఎఫ్ [హెచ్-2843] నేతలు

**జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అంశాన్ని జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి ద్వారా తెలుసుకున్న ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ )జనవరి 09:** ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపుల అంశంలో నెలకొన్న అనిశ్చితిపై న్యాయ సహకారం అందించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్- హెచ్-2843) జిల్లా కమిటీ బృందం జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి జి.రాజగోపాల్ ను ఆయన చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా రాబోయే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి జి. రాజగోపాల్ కు ముందస్తు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ భేటీలో జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు మంజూరైన ఇండ్ల స్థలాల విషయంలో ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు తీవ్ర అనిశ్చితిని సృష్టిస్తున్నాయని జడ్జి దృష్టికి తీసుకువచ్చారు. హైదరాబాద్లో న్యాయ నిపుణులు జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అంశంపై చేసిన సూచనలు, సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా ఉన్న న్యాయపరమైన అంశాలను వివరించి, జర్నలిస్టులకు చట్టపరమైన పరిరక్షణ కల్పించాలని వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి రాజగోపాల్, సుప్రీంకోర్టు తీర్పులు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు వర్తిస్తాయని స్పష్టం చేశారు. జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు సమర్పించిన వినతిపత్రంలోని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, చట్ట పరిధిలో సాధ్యమైన న్యాయ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని, కఠిన



పరిస్థితులను ఎదుర్కొంటూ ప్రజల పక్షన నిలబడి వారు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్, టీబీజేఏ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ అంతోటి శ్రీనివాస్, లీగల్ అడ్వైజర్ పసుపులేటి శ్రీనివాస రావు, కుంభం రవి కుమార్, కాసోజు శ్రీధర్, సుధాగాని కరుణాకర్, కప్పల మధు గౌడ్, సాపవత్ నాగరాజు, చిన్నంశెట్టి రాంబాబు, అమరబోయిన ఉపేందర్, కందరపోయిన నాగకృష్ణ, వంగ పుంగమ గౌడ్, కొండల్, ఎలుగోటి వెంకట్, కరాటే వేణు, నాయిని స్వాతి, తుమ్మలపల్లి శ్రీనివాస్, షేక్ సోందుమియా, మల్లెల శిల్ప, రమేష్, గంటేల కుమార్, మందడపు మనోహర్, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ హక్కును బిక్షగా మారుస్తున్న ప్రభుత్వాలు

**విశ్రాంత జీవితం విషాదంగా మార్చవద్దు.**

**రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు రాష్ట్ర సంఘ నాయకులు సీతారామయ్య. శరత్ బాబు ల రిటైర్డ్ ఉద్యోగుల సదస్సులో వక్తల ఆవేదన**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ )జనవరి 9 2026:** ఖమ్మం జిల్లా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సమస్యలపై స్వర్ణ భారతి కళ్యాణ మండపంలో అధ్యక్షులు మేదరమెట్ల సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన సదస్సులో రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వానికి వెన్నుముకలాగా ఉన్నా ఉద్యోగ పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ఆవేదనను కలిగిస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలో రెండున్నర లక్షల మంది రిటైర్డ్ ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంఘ ప్రాతినిధ్యాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ముఖ్యంగా 2024 మార్చి నుండి రిటైర్ అయిన వారికి ఆర్థిక ప్రయోజనాలు వెంటనే విడుదల చేయాలని లేనిచో ప్రత్యక్ష ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం కన్నా కొన్ని విషయాలలో ప్రజాస్వామ్యహితంగా ఉన్నదని కానీ ఆర్థిక సమస్యల పరిష్కారంలో అంతులేని జాప్యం జరుగుతున్నదని అనేక పర్యాయాలు ముఖ్యమంత్రితో మాట్లాడేమని వేచి చూసే ధోరణి ఇప్పటివరకు అవలంబించామని జేఏసీ త్వరలో కార్యచరణ ప్రకటిస్తుందని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వేణు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల జీవితం విషాదంగా మారుస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విధానం సరికాదని ఇప్పటికే ఆర్థిక ప్రయోజనాలు అనగా చాలామంది చనిపోయారని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని కనీసం రాష్ట్ర హైకోర్టు ఆదేశాలను పాటించి




రాజ్యాంగ ధర్మాన్ని కాపాడాలని కాలయాపర చేస్తే దాని పర్యవసానం మరొక విధంగా ఉంటుందని తెలిపారు. టీఎన్జీవో అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు సబ్ ట్రెజరీ అధికారి మోదుగు వేలాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వెస్లీ ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు జిల్లా అధ్యక్షులు మైస నాగయ్య. డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ ఖమ్మం జిల్లా ట్రెజరీ అధికారి వై శ్రీనివాస్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ పాల్గొన్న ఈ సదస్సులో 1200 మంది పెన్షనర్లు పాల్గొన్న ఈ సదస్సులో సీనియర్ పెన్షనర్లను ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా నూతన డైరీ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లాలోని సత్తుపల్లి పెనుబల్లి కల్లూరు తల్లాడ వైరా మధిర ఎర్రిపాలెం నేలకొండపల్లి కూసుమంచి ఖమ్మం నగరంలోని నాలుగు శాఖలు పాల్గొన్నారు. జిల్లా నాయకులు ఆర్ వెంకటనారాయణ ఎస్ పూర్ణచంద్రరావు పి సాంబశివరావు ఆర్ దుర్గా దేవి జనార్ధన్ లక్ష్మపతిరావు కాజా మైనది జానయ్య కృష్ణారెడ్డి రఘుపతి రెడ్డి బి ఉపేందర్ రావ్ సి బాబురావు రామ్మోహన్ రావు వజ్ర శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నర్సరీలు ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఎంపిడిఓ రాములు నాయక్

**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం) జనవరి 09:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శుక్రవారం రోజున సింగారం, మోదుగుకుంట గ్రామాల్లోని నర్సరీలను, ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఎంపిడిఓ జే రాములు నాయక్ .అనంతరం వారు మాట్లాడుతూ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. వీరివెంటా ఏపిఓ రమేష్, పంచాయతీ కార్యదర్శులు తుమ్మల ఆనంద్, మేడి స్వామి, హౌసింగ్ ఏఈ డి రవి చంద్ర, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, ఏఫ్ఏ పి నాగమణి, ఎం అపర్ణ, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.






# మైనంపల్లి హనుమంతరావు పుట్టినరోజు సందర్భంగా

**వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** మౌలాలి చౌరస్తాలో మల్కాజిగిరి మాజీ ఎం ఎల్ ఏ మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకల సందర్భంగా మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మైనంపల్లి సతీమణి మైనంపల్లి వాణి ప్రారంభించారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వినోద్ యాదవ్ మాట్లాడుతూ ఈ రక్తదాన కార్యక్రమం గత మూడేళ్ల నుంచి మైనంపల్లి హనుమంతరావు పుట్టినరోజు సందర్భంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఇన్చార్జ్ లక్ష్మకాంత్ రెడ్డి, బిబ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి కే శీను, డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ పోతుల ఉమామహేశ్వరి వినోద్ యాదవ్,డివిజన్ సీనియర్ నాయకులు అరుణ్ గౌడ్, వెంకటేష్, అమిత్ భాయ్, ప్రతాపరెడ్డి, చెంకు శ్రీనివాస్, గడ్డం సత్తి,చంద్రకాంత్,నర్సింగ్ రావు, భీమ్రాజ్,కృష్ణ, ముహమ్మద్ ముక్తార్,అన్ను షకీల్,చరణ్, ప్రేమ్, ఇర్ఫాన్,బాకర్,పాండురంగ చారి,నాగార్జున నాయుడు, మహిళా నాయకురాలు భాగ్యరాన్ని, మైముదా, మేడం అనిత, జాన్వి, సునీత, పద్మ,పద్మావతి, కాసింబి యూత్ కాంగ్రెస్ నాయకులు అజయ్,చరణ్,లడ్డు,బన్నీ, అక్కినిఖిల్, సాయి,నాని, అరవింద్,నవీన్,నరసింహ, శివా,తనీష్,హనీష్, రిషి పవన్ పాల్గొన్నారు.

# ఏసీపీ ని కలిసిన గుజ్జుల మహేష్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి( తలకొండపల్లి ):** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ ఏసిపి లక్ష్మ నారాయణ ను రేవంత్ రెడ్డి మిత్ర మండలి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు అసిఫ్, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఏసీపీ కి శాలువా కప్పి సన్మానించారు.



# ట్రినిటీలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**చౌటుప్పల్,జనవరి 09. క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి పండుగకు ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలకు శనివారం నుండి సెలవులు ప్రకటించడంతో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ట్రినిటీ పాఠశాలలో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ ఉజ్జిని మంజుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భోగి,సంక్రాంతి ,కనుమ పండుగల ప్రశస్త్యాన్ని విద్యార్థులకు తెలియజేయుటకై నృత్య ప్రదర్శన,నాటకాలతో హరిదాసు గొబ్బెమ్మలు, ముగ్గులు,జంతువుల ప్రదర్శన,బొమ్మల కొలువు, గోదాదేవి కళ్యాణం ,అష్టలక్ష్మల వేషధారణ, పంట పొలాల ప్రదర్శన, నాట్లు వేయుట ,పొలం దున్నుట , కలుపుతీయుట,ధాన్యం కోయుట,పంటనూర్పిడి చేయుట,తూర్పాల పట్టుట, రోకళ్లతో ధాన్యం దంచి వేరు చేయుట వంటి ఇత్యాది ప్రదర్శనలతో విద్యార్థులు అలరించారు. శిశుతరగతుల విద్యార్థినీ విద్యార్థులను ఆశీర్వదిస్తూ ఫల, ధాన్య, పుష్పాలతో ,భోగి పండ్లు పోయుట ,భోగిమంటలను వెలిగించుట కార్యక్రమాలను విద్యార్థినీ విద్యార్థులతో నిర్వర్తించి కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించారు. ఈ



కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కేవీబి కృష్ణారావు, సమన్వయకర్తలు శివరాణి,మాలిక్,శ్రీవాణి ,శ్రీదేవి స్వప్ననీరజ మంజుల,జ్యోతి కొండమ్మ ,లక్ష్మిప్రియ,ప్రీతి లోవకుమారి అంజలి, సుమలత ,చందన,స్వరూప ,భార్గవి,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోతిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం తొలి సమావేశం



**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం) జనవరి 09:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పోతిరెడ్డిపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకవర్గం తొలి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్ మాట్లాడుతూ పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం జరిగింది.పారిశుద్ధ్యం మరియు గ్రామంలో నల్ల నీరు వీధిలైట్లు వివిధ అంశాలపై చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ లలిత భాస్కర్ రెడ్డి, వార్డ్ మెంబర్లు ఇంద్రాల రేణుక రాములు,ఇంద్రాల అంజయ్య, యమగాని నరసింహ,మక్తాల మంగమ్మ ఐలయ్య,ముక్తాల రమేష్,ఎర్ర వెంకటరెడ్డి,గ్రామ సెక్రెటరీ హరీష్ పాలకవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది.

## ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేసిన ఉపేందర్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం)జనవరి 09:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం సర్వేపల్లి గ్రామ పంచాయతీ సర్పంచు శుక్రవారం రోజున రాయిపల్లి ఆర్ఎం రోడ్డు నుండి తిమ్మాపురం టు సర్వేపల్లి వరకు రోడ్డు మొత్తం గుంతలుమయం కావడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని గుంతలు పూడ్చేందుకు నిధులు కేటాయించాలని కోరుతూ ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్యకి వినతి పత్రం అందజేసిన మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు,ఓబిసి కిసాన్ సెల్ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య నాగం లక్ష్మరెడ్డి, గడ్డమీది ఆదినారాయణ,ఆత్మకూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు నాగం సందీప్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం) జనవరి 09:** శ్రీ గాయత్రి ఇన్ఫ్రా కాంక్రీట్ క్యాలెండర్ ని హైదరాబాద్ మేడిపల్లి వద్ద బిక్షమయ్య గౌడ్ ఆఫీసులో ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పెద్దగాని వెంకన్న, బత్తిని మహేష్, మస్నాపురం సంతోష్ , దండు ప్రసన్న కుమార్, నిమ్మ రెడ్డి అశోక్ రెడ్డి, మద్ది ప్రసాద్, వంగపల్లి ఎల్లేష్, దండు సురేష్, బత్తిని శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. బూడిద బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ శ్రీ గాయత్రి ఇన్ఫ్రా క్వాలిటీ కాంక్రీట్ మరియు సర్వీస్ ని సమయానికి కష్టమర్లకు అంద చేస్తుందని అన్నారు. కాంక్రీట్ అవసరం ఉన్నవారు ఈ నెంబర్లను సంప్రదించాలని అన్నారు. దండు ప్రసన్న కుమార్(మార్కెటింగ్ మేనేజర్) మొబైల్ నెంబర్ 9959896065,7601082288.

## ప్రభుత్వ పాఠశాలలో చిన్నారుల ముగ్గులు

ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు



**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** మహాదేవపూర్ మండలంలోని సూరారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ముందస్తు సంక్రాంతి సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాల్లో రంగవల్లులతో అందంగా ముగ్గులు వేసి ముగ్గుల పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలోని మహిళ ఉపాధ్యాయులు రమ్య శ్రీ, త్రివేణి లు పాల్గొన్నారు.

## అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు శ్రీమతి ఏనుగుల మంజుల అకాల మరణం ప్రగాఢ సానుభూతి తెలిపిన డా" కడవెండి వేణుగోపాల్ అన్నం శ్రీనివాసరావు



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు శ్రీమతి ఏనుగుల మంజుల అకాల మరణం ఎంతో బాధాకరమని ఎంతోమంది అనాధ బాలలను చేరదీసి వారికి అన్నీ తానై ఒక అమ్మలా నాన్నలా... నేనున్నానంటూ అక్కున చేర్చుకుని వారి ఆలనా పాలనా విద్య ఆరోగ్యం ఆహారం , ఆవాసం చూస్తున్నటువంటి ఏనుగుల మంజుల అకాల మరణానికి చింతిస్తూ బాధాతప్త హృదయంతో వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని , వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎకో క్లబ్ ఎన్విరాన్మెంటల్ సొసైటీ ఫౌండర్ & చైర్మన్ డా" కడవెండి వేణుగోపాల్ కేశవపట్నం శ్రీనివాస్ మరియు డాక్టర్. అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు పాల్గొన్నారు .

## ఎస్సైలకు ఘన సన్మానం

- బాధ్యతలు స్వీకరించిన ఎల్. భూమేష్.. బదిలీపై వెళ్లిన రాజశేఖర్
- ముఖ్య అతిథిగా హాజరైన మందమర్రి సీఐ శశిధర్

**రామకృష్ణాపూర్, జనవరి 09:** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్సై ఎల్. భూమేష్, బదిలీపై వెళ్తున్న గత ఎస్సై జి. రాజశేఖర్లను శుక్రవారం పోలీస్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి సీఐ శశిధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రామకృష్ణాపూర్ ఎస్సైగా పని చేసి రామగుండం సి.సి.ఆర్.బి విభాగానికి బదిలీ అయిన రాజశేఖర్ సేవలను కొనియాడారు. రాజశేఖర్ తన పదవీ కాలంలో శాంతిభద్రతల పరిరక్షణలో ఎక్కడా రాజీ పడకుండా అంకితభావంతో పనిచేశారని పేర్కొన్నారు. పట్టణ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, సిబ్బందితో స్నేహపూర్వకంగా మెలగడం వల్లే ఆయన అందరి మన్ననలు పొందారని గుర్తు చేశారు. అదేవిధంగా నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎల్. భూమేష్కు సీఐ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. గతంలో సిబ్బంది అందించిన సహకారాన్ని నూతన ఎస్సై పర్యవేక్షణలో కూడా సిబ్బంది అందరూ రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సీఐ శశిధర్ ఎస్సైలను శాలువాలతో కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

